'కవిసమ్మేళనం-సినీ గీతమాలిక-భవానీ-చింతామణి నాటకం' ప్రదర్శన

చిక్కడపల్లి, నవంబరు 10ప్రభాతవార్త: మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ, మహర్షి వాల్మీకి జయంతి మహోత్సవాల సందర్భంగా 'కవిసమ్మేళనం-సినీ గీతమాలిక-భవానీ-చింతామణి నాటకం' ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వీడీ.రాజగోపాల్, అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ విఎస్.రావు, డిఎల్.నాగరాజు వివరించారు. అదే విధంగా వైద్య, విద్య, సేవా, సాహితీ, నాటక, పాత్రికేయ, సంగీత రంగంలో విశేషంగా కృషి చేసిన వారిని సత్కరించబోతున్నట్లు వివరించారు. నవంబరు 11న జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ హాజరై పురస్కారాలను అందిస్తారన్నారు. వైద్యరంగం నుంచి డాక్టర్ ఎన్.వెంకటరమణకు 'వైద్యవిరాట్', డాక్టర్ పివి.పార్థసారథికి 'వాల్మీకి సేవారత్న', పాత్రికేయ రంగం నుంచి నాగగౌని పురుషోత్తమ్‌కు 'పాత్రికేయ సౌరభ', మహ్మద్ రఫికి 'పాత్రికేయ రత్న', ఎం.శ్రీనివాస్‌కు 'పాత్రికేయ మిత్ర' బిరుదులను అందిస్తున్నామన్నారు.

సేవారంగం నుంచి త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తికి 'కళా సేవాదురంధర', సాహితీరంగం నుంచి నాళేశ్వరం శంకరంకు 'కవి పారిజాతం' గజల్ స్వీన్ రాజావాసిరెడ్డి మల్లీశ్వరిలను సత్కరించబోతు న్నట్లు వివరించారు. నాటకరంగం నుంచి పుచ్చా సాంబశివారెడ్డి, రత్నశ్రీ, సంగీతరంగం నుంచి డాక్టర్ టి.శరత్‌చంద్ర, రవీంద్రబాబులను కూడా సత్కరిస్తున్నామన్నారు.

హైదరాబాద్ వార్త

అన్నిసరిగ్గా ఉంటేనే ఓట్ల లెక్కింపు

పోస్టల్ బ్యాలెట్.. జాగ్రత్తలు తప్పనిసరి
ఓటు రహస్యం ఉద్యోగులు కాపాడాల్సిందే
లెక్కింపురోజు ఉదయం వరకు చేరాలి
ఆర్‌వో కార్యాలయాల్లో ప్రత్యేక బాక్సులు ఏర్పాటు

పోస్టల్ బ్యాలెట్

హైదరాబాద్, నవంబరు 10 ప్రభాతవార్త: ఎన్నికల్లో ప్రతిఓటు కీలకం. అందుకే పోలింగ్ విధుల్లో పాల్గొనే ఉద్యోగులు కూడా పూర్తిస్థాయిలో తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఎలక్షన్ కమిషన్ వారికోసం ప్రత్యేకంగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించింది. కానీ ఓటుహక్కును వినియోగించుకునే విషయంలో మాత్రం ఉద్యోగులు అంతగా ఆసక్తి చూపడం లేదు. 50శాతం మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ తీసుకున్నదాంట్లో కొందరు ఓటు వేసి సకాలంలో పంపించరు. మరికొన్ని తప్పుల తడకలుగా ఉండటంతో వాటిని పరిగణలోకి తీసుకోరు. ఈవిషయంలో ఎన్నికల కమిషన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఓటర్ల నమోదు శాతం పెంచగలుగుతున్నారు గానీ పోస్టల్ బ్యాలెట్ విషయంలో మాత్రం ఆశించిన ఫలితం కానరావడం లేదని గత ఎన్నికల పోస్టల్ బ్యాలెట్‌లు నిరూపిస్తున్నాయి.

పోస్టల్ బ్యాలెట్‌కోసం ఉపయోగించే ఫారాలు..
ఫారం-12 పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసే పత్రం, ఫారం -13ఏ ఓటరు ధృవీకరణ పత్రం, ఫారం 13బీ: కవరుఏ లోపలికి కవర్ పోస్టల్ బ్యాలెట్‌ను పెట్టాల్సిన కవరు. ఫారం -13సీ- కవరుబీపైన ఉండే కవరు. రిటర్నింగ్ అధికారికి పంపించాల్సిన కవరు. ..దీనిలో 13బీకవరులో పోస్టల్ బ్యాలెట్, 13ఏ ఓటరు డిక్లరేషన్ పెట్టాలి. ఫారం -13డి ఓటరుకు సూచనలు, సలహాలు.

పొండడం పూర్తిచేసి అందజేయడం
ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులకు ఉత్తర్వుల తోపాటు ఫారం -12 అందజేస్తారు. ఫారం 12ను పూర్తిగా నింపి రిటర్నింగ్ అధికారికి ఎన్నికల మొదటివిడత శిక్షణ కార్యక్రమంలో ఏర్పాటు చేసే ఫెసిటిటేషన్ కేంద్రంలో అందజేయాలి. ఉద్యోగి అదే ఆర్‌వో పరిధిలోని నియోజకవర్గంలో ఓటు ఉన్నట్లయితే పోస్టల్ బ్యాలెట్ నేరుగా లేదా రిజిస్టర్ పోస్ట్ ద్వారా అందజేస్తారు. ఉద్యోగి ఫారం 12తో పాటు ఎన్నికల విధుల ఉత్తర్వుల కాపీ, ఓటరు గుర్తింపు కార్డు. ఉద్యోగి గుర్తింపు కార్డు, జీరాక్స్ కాపీలు జతచేయాలి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో రెండోవిడత శిక్షణ సమయంలో ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద అందరికీ అందుబాటులో ఉండే విధంగా పోస్టల్ బ్యాలెట్ డ్రాప్ బాక్స్‌ను ఏర్పాటు చేస్తారు. పోస్టల్ బ్యాలెట్ పొందిన ఉద్యోగులందరూ తమ ఓటు హక్కు వినియోగించుకుని ఫారం -13 కవర్ బీలో మార్క్‌చేసిన పోస్టల్ బ్యాలెట్ పొందుపరిచి కవర్‌తోపాటు ధృవీకరణ పత్రం 13ఏ గెజిటెడ్ అధికారి సర్టిఫై చేసిన సంతకంతో కవర్ బీ(13సి) కవర్లో పొందుపరిచి డ్రాప్‌బాక్స్ లో వేయాలి. లేదా ఆర్వో కార్యాల యంలో ఏర్పాటు చేసిన బాక్స్‌లో వేయొచ్చు. లేదా ఆర్‌వోకు నిర్దిష్ట సమ యంలో చేరే విధంగా పోస్టు ద్వారా పంపించొచ్చు.

కవర్‌కు పోస్టల్ స్టాంపులు అంటించాల్సిన అవసరం లేదు.. పోలింగ్‌కు ఏడు రోజుల ముందు వరకు ఫారం 12, సంబంధిత పత్రాలు అందజేసి అర్వో నుంచి పోస్టల్ బ్యాలెట్ పొందవచ్చు. తీసుకున్న పోస్టల్ బ్యాలెట్ తిరిగి ఆర్వోకు ఓట్ల రోజు ఉదయం ఆరుగంటల్లోపే చేరేవిధంగా అందజేసే అవకాశం ఉంటుంది.

పోస్టల్ బ్యాలెట్ తక్కువ వినియోగానికి కారణాలు..
ఆర్‌వో వద్ద పోస్టల్ బ్యాలెట్ తీసుకోవడంపై ఎన్నికల విధుల్లో ఉన్నవారు ఆసక్తి చూపకపోవడం. ఎన్నికల విధుల్లో ఉత్తర్వుల కాఫీ ఫారం -12తో సకాలంలో అందజేయక పోవడం, ఫారం పూర్తి చేసే సమయంలో ఓటరు జాబితాలోని వివరాలు సరిగ్గా అందజేయకపోవడం. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి సరైన సమయంలో డ్యూటీఆర్డర్లు అందకపోవడం. ఫారం - 12లో చిరు నామా సక్రమంగా ఇవ్వకపోవడం. తీసుకున్న బ్యాలెట్ పేపర్‌ను నిర్ణీత సమయంలో ఆర్ఓకు పంపకపోవడం వంటివి.

పోస్టల్ బ్యాలెట్ తిరస్కరణ ఎందుకంటే..
ఉద్యోగి డిక్లరేసన్ సంతకం లేకపోవడం. డిక్లరేషన్‌లో బ్యాలెట్ పేపర్ సీరియల్ నంబర్ రాయకపోవడం. గెజిటెడ్ అధికారి ధృవీకరణ లేకపోవడం, ఓటేసిన పోస్టల్ బ్యాలెట్‌ను 13బీ కవర్‌లో పెట్టకపోవడం. సీలు వేయకపోవడం. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్ ఒకే కవర్‌లో పెట్టడం. బ్యాలె ట్ సంతకం చేయడం, ఓటు రహస్యతను కాపాడకపో వడం. ఏఅభ్యర్థికి చెందకుండా పైనా లేదా కింద మూర్క చేయడం వంటి కారణాలు తిరస్కరణకు కారణమవుతాయి.

ముగ్గురు బలమైన అభ్యర్థులే!

మల్కాజిగిరిలో త్రిముఖ పోటీ
బలమైన ప్రత్యర్థుల ఢీ అంటే.. ఢీ
బిజెపి అభ్యర్థి రామచంద్రరావు రాకతో పోటీ రసవత్తరం

మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్

రామచంద్రరావు బిజెపి

మర్రి రాజశేఖర్ రెడ్డి బిఆర్ఎస్

అల్వాల్, నవంబరు 10 ప్రభాతవార్త: మల్కాజిగిరిలో రసవత్తరమైన పోరుకు రంగం సిద్ధమైంది. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తమ అభ్యర్థులను పది రోజులు క్రితమే రంగంలోకి దించగా బిజెపి నామినేషన్ గడువుకు ఒక రోజుకు ముందు ప్రకటించింది. నియోజకవర్గంలో మూడు పార్టీలు బలీయమైన శక్తిగా ఉన్నాయి. కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, బిఆర్ఎస్ తరుపున మర్రి రాజశేఖర్ రెడ్డి, బిజెపి నుంచి బరిలోకి మరోసారి రామచంద్రరావు దిగారు. ఎమ్మెల్యే మైనంపల్లి హనుమతరావు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరి పోటీ చేస్తుండగా బిఆర్ఎస్ టిక్కెట్ మంత్రి మల్లారెడ్డి అల్లుడికి దక్కింది. మల్కాజిగిరికి సుపరిచితుడైన రామచంద్రరావు రాకతో పోరు ఆసక్తికరంగా మారిందనడంలో ఎటువంటి సందేహం లేదు. మైనంపల్లి వ్యక్తిగత ఇమేజ్ కాంగ్రెస్ పార్టీకి బలం కాగా, మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మామపై ఆధారపడాల్సిన పరిస్థితి. రామచంద్రరావుకు సెటిలర్లుతో పాటుగా ప్రధానంగా బ్రాహ్మణ, మార్వాడీ సామాజిక వర్గాలు యువత అండదండలు పుష్కలంగా లభించనున్నాయి. అల్వాల్ సర్కిల్‌లో బిజెపికి కార్పొరేటర్లు లేకున్నా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ముగ్గురు ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలులో రామచంద్రరావు రెండవ స్థానంలో నిలిచారు. నియోజకవర్గంలో సుమారు 5లక్షలు మంది ఓటర్లు ఉన్నారు. మల్కాజిగిరి అసెంబ్లీ స్థానానికి మరో ప్రత్యేకత కూడా ఉంది. ఒక సారి గెలిచిన వారు రెండవ సారి గెలిచిన చరిత్ర లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2009లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆకుల రాజేందర్ విజయం సాధించారు. 2014లో టిఆర్ఎస్ నుంచి చింతల కనకారెడ్డి 2018లో టిఆర్ఎస్ నుంచి బరిలో నిలిచిన మైనంపల్లి హనుమంతరావు గెలుపొందారు. కారు గుర్తుపై గెలిచి హస్తం పక్షాన చేరి రెండవ సారి పోటీ చేస్తున్న మైనంపల్లి హనుమంతరావు పాత రికార్డులను బద్దలు కొడతారా అనేది వేచి చూడాల్సిన అంశం. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆకుల రాజేందర్ పిఆర్‌పి నుంచి పోటీ చేసిన చింతల కనకారెడ్డిపై 9,194 ఓట్లు మెజారిటీతో గెలిచారు. మూడవ స్థానంలో టిడిపికి చెందిన శారద మహేష్ నిలిచారు. రాజేందర్‌కు 56,628ఓట్లు, కనకారెడ్డికి 47,434, శారద మహేష్‌కు 47,326 ఓట్లు రావడం జరిగింది. 2014 ఎన్నికలలో టిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన చింతల కనకారెడ్డి కేవలం 2,768 ఓట్లు మెజారిటీతో బిజెపికి చెందిన రామచంద్రరావుపై గెలుపొందారు. మూడవ స్థానంలో కాంగ్రెస్ నందికంటి శ్రీధర్ నిలిచారు. కనకారెడ్డికి 77,132 ఓట్లు, రామచంద్రరావుకు 74,364 ఓట్లు, శ్రీధర్‌కు 37,201 ఓట్లు వచ్చాయి. 2018లో జరిగిన ఎన్నికలలో టిఆర్ఎస్ నుంచి బరిలో నిలిచిన మైనంపల్లి హనుమంతరావు 73,698 ఓట్లు మెజారిటీతో భారీ విజయాన్ని నమోదు చేశారు. మైనంపల్లికి 1,14,149 ఓట్లు రాగా సమీప బిజెపి అభ్యర్థి రామచంద్రరావుకు కేవలం 40,451 ఓట్లు వచ్చాయి. మూడవ స్థానం జన సమితి చేసిన దిలీప్ 34,219 ఓట్లు జరిగింది. చరిత్రలో పోల్ 55.49 శాతం లో తెలంగాణ నుంచి పోటీ కు మార్కు వడం మల్కాజిగిరి అయిన ఓట్లలో ఓట్లను ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సాధించి చరిత్ర సృష్టించారు. రాష్ట్రంలో వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలు నేపథ్యంలో మూడు పార్టీలు బలమైన వ్యక్తులను పోటీలో నిలిపాయి. రాజకీయ దురంధరుడిగా ఫైర్ బ్రాండ్‌గా ఉన్న మైనంపల్లికి హస్తం గుర్తు అభయ హస్తంగా మారుతుందా అనే దానిపై చర్చోపచర్చలు సాగుతున్నాయి. బిఆర్ఎస్ నుంచి బరిలో ఉన్న మర్రి రాజశేఖర్ రెడ్డికి పార్టీ ప్లస్‌గా చెప్పాలి. మంత్రి మల్లారెడ్డి ఉండనే ఉన్నారు. మంత్రి హరీశ్‌రావు మల్కాజిగిరిపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ఇక పాత కాపు అయిన రామంద్రరావుకు ఉన్న బలమైన ఓటు బ్యాంకుకు కొత్త ఓటర్లు ప్రధానంగా యువత మద్దతుగా నిలిచే అవకాశాలు కనపడుతున్నాయి. త్రిముఖ పోటీలో ఎవరు విజేతలుగా నిలుస్తారన్నది జనవరి 3వ తేదీన తేలనుంది.

ముగిసిన నామినేషన్ల పర్వం

13న పరిశీలన.. 15వరకు ఉపసంహారణకు అవకాశం

హైదరాబాద్ నవంబరు 10 ప్రభాతవార్త : ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ పూర్తైంది. నవంబరు 3వ తేదీన ఎన్నికల నోటిఫికేసన్ వెలువడిన వెంటనే నామినేషన్ల ప్రక్రియ మొదలుకాగా, శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలతో ముగిసింది. ఈనెల 13వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుంది. అభ్యర్థులు 15వ తేదీలోపు తమ నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చు. నామినేసన్ల దాఖలకు శుక్రవారం చివరిరోజు కావడంతో తహశీల్దార్, మున్సిపాలిటీ కార్యాలయాల వద్ద అభ్యర్థుల కోలాహలం కనిపించింది. ఈ నెల 3వ తేదీ నుంచి నామినేషన్ల పర్వం ప్రారంభం కాగా, శుక్రవారంతో ముగిసింది. దీంతో నగర వ్యాప్తంగా ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఊపందుకుంది.అన్ని పార్టీల నేతలు సకాలంలో నామినేషన్లు దాఖలు చేశారు. రాశులు, తిథుల రీత్యానూ, గురు, శుక్రవారాలు శుభ దినాలుగా భావించడంతో ఎక్కువ మంది ఈరెండురోజుల్లో నామినేషన్లు దాఖలు చేశారు.సనత్‌నగర్ నుంచి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, సికింద్రాబాద్ నుంచి డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావుగౌడ్, అంబర్‌పేటలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్‌లో ముఠా గోపాల్, ఖైరతాబాద్‌లో ఎమ్మెల్యే దానం నాగేందర్, కాంగ్రెస్ అభ్యర్థి పి.విజయారెడ్డి, బిజెపి అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి, కూకట్‌పల్లి నుంచి తదితరులు నామినేషన్ దాఖలు చేశారు.

ప్రచారం ముమ్మరం.. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందేందుకు రాజకీయ పార్టీలు వ్యూహాన్ని ముమ్మరం చేశారు. ఓటింగ్ సమయం సమీపిస్తున్న కొద్దీ ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ప్రజాక్షేత్రంలో విమర్శలను ఎదుర్కొంటున్నాయి. వీధులు, కాలనీల్లో ర్యాలీలు, సభలు,పాదయాత్రలు నిర్వహిస్తూ ఓటర్లను ప్రభావితం చేసేందుకు అభ్యర్థులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల పోరులో మాటల యుద్ధం, సవాళ్లతో రాజకీయాలు వేడెక్కాయి. ప్రచార సీజన్‌లో బహిరంగ సభలు, రోడ్‌షోలు, జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలో అంతర్గత సమావేశాలు, స్టార్ క్యాంపెయిన్లు చేస్త ఓట్లు దండుకునేందుకు అభ్యర్థులు తమదైన శైలితో ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల్లో కీలక ఘట్టమైన నామినేసన్ల దాఖలు తుడి దశకు చేరకుంది. తహశీల్దారు, మున్సిపాలిటీ కార్యాలయాలు నామినేషన్ల సందడి నెలకొన్నాయి.

3వ సారి భారీ మెజార్టీతో విజయం సాధిస్తాం : మంత్రి తలసాని

ముస్లిం,మైనార్టీల సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి తలసాని

కంటోన్మెంట్, నవంబర్ 10 ప్రభాతవార్త: ఎవరు ఎన్ని జిమ్మిక్కులు వేసిన రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని,సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి, యధా విధిగా కొనసాగు తాయని రాష్ట్ర మంత్రి, సనత్ నగర్ అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మారేడ్‌పల్లిలోని తన నివాసంలో నియోజకవర్గం పరిధిలోని క్రిస్టియన్, ముస్లిం,మైనార్టీ ప్రతినిధులతో వేర్వేర్‌గా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం, దళిత బంధు, బిసీ బంధు, పథకాల కింద అనేక మందికి లబ్ధి చేకూరిం దన్నారు. మిగిలిన వారికి కూడా ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత త్వరిత గతిని అందజేఎస్తామన్నారు. తాను చేపట్టిన అబివృద్ధి కార్యక్రమాలతో నియోజకవర్గం ప్రజల ఆశీస్సులతో 3వ సారి బారీ మెజార్టీతో నిలిచి హ్యాట్రిక్ సాధిస్తామన్నారు. నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు,చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ప్రశాంత్, జయరాజ్, స్యామెల్, దయాకర్, శ్యామ్‌సనత్, పహీం, అఖీల్, హారీఫ్, మోహిన్, రజాక్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన పులి జగన్

హైదరాబాద్, నవంబరు 10 ప్రభాతవార్త : బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ పులి జగన్ శుక్రవారం పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పులి జగన్ అంబర్‌పేట డివిజన్ నుంచి రెండుసార్లు కార్పొరేటర్‌గా వ్యవహరించారు. ఆయనతోపాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగేష్‌గౌడ్, రాజుగౌడ్, ప్రభాకర్ తదితరులకు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలోకి చేరినవారికి కాంగ్రెస్ పార్టీ అండగా, భరోసాగా నిలుస్తూ భవిష్యత్తులో తగిన అవకాశాలు కల్పిస్తామని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతరం పులి జగన్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. అంబర్‌పేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రోహిన్‌రెడ్డిని అత్యధిక మోజార్టీతో గెలిపిస్తామన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. తనతోపాటు చాలా మంది కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన అంబర్‌పేట బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ పులి జగన్,చిత్రంలో నాగేష్‌గౌడ్, అంబర్‌పేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి

కంటోన్మెంట్‌లో 18 నామినేషన్లు దాఖలు : మధుకర్ నాయక్

కంటోన్మెంట్,నవంబర్ 10 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో శుక్రవారం చివరి రోజుకు 18 సామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ ఆఫీసర్ మధుకర్ నాయక్ తెలిపారు. ప్రధాన పార్టీలకు చెందిన బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత 3 సెట్‌లు వేశారు. కాంగ్రెస్ అభ్యర్థి జి.వి.వెన్నెల 3 సెట్‌లు, బిజెపి అభ్యర్థి ఎన్.శ్రీగణేష్ 4 సెట్‌ల నామినేషన్లు వేశారు. అదే విధంగా బహుజన సమాజ్ పార్టీకి చెందిన బూడిద కర్నాకర్, యుగతులసీ పార్టీ అభ్యర్థిగా పోతరాజు వెంకట్ రావ్, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ అభ్యర్థిగా పుష్పాంజలి, ఇండియా ప్రజా బంధు పార్టీ అభ్యర్థిగా పెండి పైడి రాజు, శ్రమజీవి పార్టీ అభ్యర్థిగా జాజుల భాస్కర్, బిజెపి రెబల్ అభ్యర్థులుగా బి.రజనీరెడ్డి, మన్నె శ్రీనివాస్, కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులుగా నాతిరాగ మంజూల, గజ్వెల్ భరత్, స్వతంత్ర అభ్యర్థులుగా బి.కిరణ్ కుమార్, సతీష్ కుమార్‌లు నామినేషన్లు వేసినట్లు రిటర్నింగ్ అధికారి మధుకర్ నాయక్ తెలిపారు.

రాజేంద్రనగర్ అసెంబ్లీకి 33మంది నామినేషన్లు వేశారు : ఆర్.ఓ

నార్సింగి, నవంబర్ 10 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గం(51)లో మొత్తం 33.మంది అభ్యర్థులు 64.నామినేషన్లను వేశారని ఆర్.ఓ మల్లయ్య వివరించారు. చివరి రోజైన శుక్రవారం ఒక్కరోజే 26.నామినేషన్లు వచ్చాయని తెలిపారు. ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యే తొల్కంటి ప్రకాశ్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నుంచి కస్తూరి నరేందర్ ముదిరాజ్, బిజెపి నుంచి తోకల శ్రీనివాస్‌రెడ్డి, ఎంఐఎం నుంచి ఎం.స్వామి యాదవ్, బిఎస్‌పి నుంచి జైసింహాలు నామినేషన్లు వేశారని ఆర్.ఓ మల్లయ్య తెలిపారు.

టిటిడి ఎల్‌ఏసీ సభ్యుడిగా అనూప్ చక్రవర్తి

ఉత్తర్వులు జారీ చేసిన ఈవో

హైదరాబాద్, నవంబర్ 10,ప్రభాతవార్త: తెలంగాణలో తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజరీ కమిటీ (ఎల్ఏసీ) సభ్యునిగా అనూప్ చక్రవర్తి నియమితుల య్యారు. ఈమేరకు శుక్రవారం ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. జూబ్లీహిల్స్, హిమాయత్‌నగర్, మరియు నిర్మాణంలో ఉన్న కరీంనగర్ తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాల్లో సేవాభావంతో పాల్గొననున్నట్లు లేఖలో పేర్కొన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సిఎం జగన్మోహన్‌రెడ్డి, టిటిడి చైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఈవో ధర్మారెడ్డి, తెలంగాణ మంత్రి నిరంజన్‌రెడ్డికి అనూప్ కృతజ్ఞతలు తెలిపారు.

బిజెపి జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, గరికపాటి రామ్మోహన్‌రావు

మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న నోముల ప్రకాశరావు గౌడ్ తదితరులు

మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన సికింద్రాబాద్ కాంగ్రెస్ నేతలు

సికింద్రాబాద్, నవంబర్ 10 ప్రభాతవార్తః సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సీతాఫల్‌మండికి చెందిన సీనియర్ నాయకుడు నోముల ప్రకాశరావు గౌడ్‌తో పాటు ఏ,బీ బ్లాక్ కమిటీల అధ్యక్షులు జగదీశ్వర్, ప్రవీణ్‌లాల్ మరి కొంతమంది నేతలు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌ల ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. నోముల ప్రకాశరావు గౌడ్ అభ్యర్థన మేరకు డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ఆయన నివాసానికి వెళ్ళి అక్కడి నుండి మంత్రి కేటీఆర్ వద్దకు వెళ్ళారు.

భాగ్యలక్ష్మీ మందిరంలో దీపావళి మహోత్సవాలు

చార్మినార్, నవంబరు 10 ప్రభాతవార్త : చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో దీపావళీ మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని మందిరం ట్రస్టీ శశికళ తెలిపారు.నవంబరు నెల 11వ తేదీ నరక చతుర్దశి సందర్భంగా శనివారం ఉదయం మందిరంలో హారతి,అమ్మవారి దర్శనం కార్యక్రమాలు ఉంటాయని,12వ తేదీ ఆదివారం సుభ్ దీపావళీ సందర్భంగా ఉదయం ఏడు గంటలు నుంచి భక్తులకు అమ్మ వారి దర్శనం,సాయంత్రం ఏడు గంటలకు అమ్మవారి ఖజానా పంపిణీ జరుగుతుందని ఆమె తెలియజేశారు. చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో జరగనున్న దీపావళీ మహోత్సవాలలో రాష్ట్ర గవర్నర్ డాక్టర్.తమిళిసై సౌందర రాజన్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారని శశికళ తెలిపారు.కాగా దీపావళీ సందర్భంగా చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో అమ్మవారి దర్శనం కోసం లక్షలాది మంది భక్తులు రానున్న సందర్భంగా భక్తులకు ఎటువం టి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేశామని ఆమె తెలియజేశారు.చార్మినార్ పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరాన్ని దీపావళీ మహోత్సవాలను పురస్కరించుకుని ఎంతో సుందరంగా తీర్చిదిద్దారు.

ముగ్ధమనోహరం వైష్ణవి భరతనాట్య ఆరంగేట్రం

రవీంద్రభారతి, నవంబరు 10 ప్రభాతవార్త : నాట్యగురువు భద్రీనాథ్ మాడభూషి శిష్యురాలు మెరుగు వైష్ణవి భరతనాట్య ఆరంగేట్రం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ముగ్ధమనోహరంగా సాగి ఆహూతులను ఎంతగానో అబ్బురపరచి మంత్రముగ్ధులను చేసింది. అత్యున్నత ఎంబిఏ పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తిచేసినా భారతీయ శాస్త్రీయ నృత్యకళపై అభిరుచి మక్కువతో పదేళ్లప్రాయంలోనే గురువు వద్ద భరతనాట్య సంపూర్ణ శిక్షణ ప్రారంభించి పూర్తి పరిణతితో ఈరోజు తన ఆగంగేట్రంను హంస ధ్వనిరాగం ఆదితాళంలో పుష్పాంజలి అంశంతో ప్రారంభించి వినాయక నినువిన, అలరిప్పు, వర్ణం, జావళి, త్యాగరాజకీర్తన, తిల్లాన, మంగళం తదితర అంశాలను అద్భుత హావభావ విన్యాసాలతో ప్రదర్శించి రక్తికట్టించగా గురు భద్రీనాథ్ నట్టువాంగం, మంత్రాశ్రీనివాస్ గాత్రం, రాజగోపాలాచార్య మృదంగం, కె.అనిల్‌కుమార్ వయోలిన్, ఎం.చంద్రకాంత్‌శర్మ ఘట్టం, ఎస్.రమణ వేణువుతో వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రసవత్తరం కావించారు.

విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

ఎంబీఏ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాములు

వాల్ట్ క్యాంప్‌లో పాల్గొన్న
ఒయూ ఎంబీఏ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాములు, వైద్యులు

తార్నాక, నవంబర్ 10 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాలో ఒటిబిఐతో కలిసి ఉచిత హెల్త్‌క్యాంప్‌ను క్రాస్ హెల్త్‌కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, స్కేలా డెంటల్ కేర్ సౌజన్యంతో నిర్వహించారు. విద్యార్థులకు హెల్త్ చెకప్‌తో పాటు డెంటల్ చెకప్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు రక్తదానం చేసిన వైద్యసేవలను అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొ. డి.శ్రీరాములు, వైస్ ప్రిన్సిపల్ ప్రొ.జి.నరేష్ రెడ్డి, క్రాస్ హెల్త్ కేర్ ఎండి.సుమలత మాట్లాడుతూ రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలను కాపాడాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే విశయాన్ని మరిచిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చదువు ఎంత ముఖ్యమో అంతకంటే ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమనే విశయాన్ని విధ్యార్థులు ఆలోచించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.శరత్ చంద్రారెడ్డి ఒటిబిఐ సీఈఒ హఫీజ్ బాష,ప్రొ.ఇ .విద్యాసాగర్, ప్రొఫెసర్లు అప్పారావు,ఎ.ప్యాట్రిక్,.స్మిత సాంబ్రాణి,వి.సుధ, వై.జాంగీర్, కవిత, కె.శ్రీనివాస్, డా.విమున్నత, డా.జి.శ్రీనివాస్, విద్యార్థులు శ్రీహర్ష,భానుప్రకాష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

జనసేన తెలంగాణ ప్రచార కార్యదర్శిగా ముులుకుంట్ల సాగర్

హైదరాబాద్, నవంబర్ 10,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రానికి జనసేనపార్టీ నుంచి ప్రచార కార్యదర్శిగా ప్రముఖ నటుడు ముులుకుంట్ల సాగర్‌ను పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ప్రకటించారు. ఈసందర్భంగా జూబ్లీహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాగర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ప్రచార కమిటీకి కార్యదర్శిగా నియమించినందుకు అధ్యక్షులు పవన్‌కళ్యాణ్, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో పోటీ చేయబొతున్న స్థానాల్లో మరోరెండు రోజుల్లో ప్రచారానికి సంబంధించి పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆయా నియోజకవర్గాల్లో బిజెపి నేతలు జనసేన నేతలని సమన్వయం చేసుకుంటూ ప్రచారం చేస్తామన్నారు. ఎన్నికల్లో బిజెపి – జనసేన ఉమ్మడి మేనిఫెస్టోగా బిసి ముఖ్యమంత్రి నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు. జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ వారాహి యాత్ర ఆంధ్రాలో కొనసాగుతుంని తెలంగాణ ఎన్నికల్లో కూడా ఆయన ప్రచారం జరుగుతుందా లేదా అన్నది మరోరెండు రోజుల్లో పార్టీ నేతలతో చర్చించిన తర్వాత ఆయా తేదీలను ప్రకటిస్తామని అన్నారు. తెలంగాణలో తమ పార్టీ ప్రాథమిక దశలో ఉందని ఈదశలో తాము ప్రతినియోజకవర్గంలో స్థానికంగా ఉన్న సమస్యలను ప్రశ్నిస్తూ యువతను పెద్దఎత్తున జాగృతం చేస్తామని సాగర్ పేర్కొన్నారు.

మాదిగ ఉప కులాల విశ్వరూప సభను విజయవంతం చేయాలి

మంద క్రిష్ణ మాదిగ

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మందక్రిష్ణ మాదిగ

కంటోన్మెంట్, నవంబర్ 10 ప్రభాతవార్త: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తక్షణమే చట్టబద్ధత కల్పించాలని కోరుతూ శనివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో తలపెట్టనున్న మాదిగ ఉప కులాల విశ్వరూప మహా సభను విజయవంతం చేసేందుకు మాదిగ ఉప కులాలు తమ తమ ఇండ్లకు తాళాలు వేసి, రెండు పూటల భోజనం, వెంటపెట్టుకొని తరలి రావాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్తాపక అధ్యక్షులు మంద క్రిష్ణ మాదిగ పిలుపునిచ్చారు. భారత ప్రధానీ నరేంద్ర మోడి శనివారం విచ్చేయనున్న సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేస్తున న్న సభా వేదిక ఏర్పాట్లను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల లక్ష్య సాధన కోసం గత 29 యేండ్ల నుంచి అలుపెరుగని పోరాటం చేస్తున్నామన్నారు. జనాభా ప్రతిపాధికన ఎస్సీలలోని అన్ని కులాలకు పంచాలనేదే ఎమ్మార్పీఎస్ లక్ష్యమన్నారు. ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ ఉప కులాలు విద్యా, ఉద్యోగ,సామాజిక,ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జర్నలిస్టు విభాగం ఇన్‌ఛార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జి ఇటుక శ్రీ కిషన్ మాదిగ,నాయకులు అజిత్ కళ్యాణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

భారీ జనసంద్రంతో బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ కుత్బుల్లాపూర్‌లో నామినేషన్

కుత్బుల్లాపూర్ రిటర్నింగ్ అధికారికి భారీ ర్యాలీతో తరలివెళుతున్న బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ పార్టీ నేతలు డాక్టర్.ఎస్‌మల్లారెడ్డి, జె.కె.శేఖర్‌యాదవ్, నందనం దివాకర్‌లతో కలిసిన దృశ్యం

కుత్బుల్లాపూర్, నవంబరు 10 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ అసెంబ్లీ ఎన్నికల కార్యాలయం వద్ద నాయకుల నామినేషన్ల పర్వంతో స్థానిక రహదార్లు జనసంద్రాన్ని తలపించాయి. శుక్రవారం కుత్బుల్లాపూర్ భారతీయ జనతాపార్టీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ మందీమార్భలంతో కుత్బుల్లాపూర్ చౌరస్తాలోగల మున్సిపల్ కార్యాలయంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్‌పత్రాలను దాఖలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పోలీస్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్‌గానూ, కుత్బుల్లాపూర్ శాసనసభ్యులుగానూ ప్రజలకు సేవలు చేశామన్నారు. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఓటమిపాలైతే రాజకీయలకు దూరమవుతానంటున్నారని, టిఆర్ఎస్ అభ్యర్థి ఓటమి పాలైతే ఆమెరికా వెళ్లిపోతానంటున్నారని తానుమాత్రం ఏపరిస్థితులెదురైనా ప్రజలమధ్యనే ఉంటారన న్నారు. తనహాయంలో 10వేల ఇళ్ల పట్టాలు, 40వేల రేషన్‌కార్డులను అందజేసి ప్రజలకు సేవచేశానన్నారు.

చిక్కడపల్లి సిఐగా బాధ్యతలను స్వీకరించిన సీతయ్య

చిక్కడపల్లి, నవంబరు 10 ప్రభాతవార్త: శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా నియమితులైన ఎ.సీతయ్య అన్నారు. చిక్కడపల్లి సిఐగా బాధ్యతలను స్వీకరించారు. చిక్కడపల్లి సిఐగా విధులు నిర్వహించిన పిడమర్తి నరేశ్ ఇటీవల గ్రూప్స్ విద్యార్థినీ ఆత్మహత్య చేసుకున్న సందర్భంగా శాంతిభద్రతలను పరిరక్షించడంలో విఫలమయ్యారని ఆరోపణలతో సస్పెండ్‌కు గురైన విషయం తెలిసిందే. కాగా ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఇన్‌స్పెక్టర్ పోస్టులో చాదర్‌ఘాట్ పోలీసుస్టేషన్ డిఐగా విధులు నిర్వహిస్తున్న 2004 బ్యాచ్‌కు చెందిన సీతయ్యను నియమిస్తూ నగర పోలీసుకమిషనర్ సందీప్ సాండిల్యా ఉత్తర్వులను జారీ చేశారు. నూతనంగా సిఐగా నియమితులైన సీతయ్య ఎస్ఐగా అబిడ్స్, ఫలక్‌నుమ, ఛత్రినాక అనంతరం 2013 పదోన్నతిపై రైల్వే, అనంతరం మహబూబ్‌నగర్ టౌన్, ట్రాఫిక్ విభాగంలో కొంతకాలం, ఆత్మకూరు, మక్తల్ సిఐగా సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించారు. అనంతరం రెండు నెలల కింద ఛాదర్‌ఘాట్ పోలీసుస్టేషన్ డిఐగా బదిలీ అయ్యారు. అనంతరం ప్రస్తుతం నూతనంగా చిక్కడపల్లి పిఎస్‌కు బదిలీ చేస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. సీతయ్య 'ప్రభాతవార్త'తో మాట్లాడారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. బాధితులకు ఎలాంటి సమస్య ఉన్నా సత్వరమే పరిష్కరించడానికి శాయాశక్తులా ప్రయత్నిస్తానన్నారు.

చర్చీ ఆస్తుల ఆక్రమణకు పాల్పడుతున్నారు

సైఫాబాద్, నవంబరు 10 ప్రభాతవార్త: 25 కోట్ల రూపాయలు విలువగల చర్చిని నకిలీ సంతకాల ద్వారా అక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్న చర్చి కమిటీపై తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిలకలగూడకు చెందిన ఇండియన్ పెంట్‌కోస్టల్ చర్చి (ఐపిసి చర్చి) సభ్యులు ఎఐ సోలమన్‌రాజ్, ఎఐ దేవసహాయం మాట్లాడుతూ ఈ చర్చి ఆస్తి మొత్తం తమ తండ్రి పేరు దివంగత ఎఆర్ ఐజాక్ పేరుమీద ఉందని, తమ తండ్రి చర్చికి టస్ట్రీగా ఉండి సేవలు అందించడం జరిగిందని చెప్పారు. కాగా 2021లో చర్చి అధ్యక్షుడు కె.సోలమన్, కార్యదర్శి బి.ప్రభాకర్, కోశాధికారి శ్యాంసన్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఐజాక్, సుగుణరావు నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి స్థలాన్ని, చర్చిని అక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. తక్షణమే వారిపై చట్టప్రకారం సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని ఈ అవినీతి, అక్రమాలను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు.

పాఠశాల అభివృద్ధికి హెచ్ఎం వెంకటేశ్ సేవలు మరువలేనివి : జంపనప్రతాప్

బదిలీపై వెళ్తున్న హెచ్ఎంను సన్మానిస్తున్న జంపనప్రతాప్

కంటోన్మెంట్, నవంబర్ 10 ప్రభాతవార్త: విద్యార్థులకు మెరుగైన, నాణ్యమైన విద్యను అందించేందుకు పాటుపడే ఉపాధ్యాయుల సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న వెంకటేశ్ బొరబండ పాఠశాలకు బదిలీ అవుతున్న సందర్భంగా శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సన్మాన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించడంలో హెచ్ఎం వెంకటేశ్ కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు బదిలీపై వెళ్తున్న హెచ్ఎంను ఘనంగా సత్కరించారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి అభ్యర్థి రవికుమార్‌యాదవ్ నేమినేషన్

గచ్చిబౌలి, నవంబరు 10 ప్రభాతవార్త : రాష్ట్ర అసెంబ్లి ఎన్నికల తొలిఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ సాజావుగా ముగిసింది. అఖరిరోజు నామినేషన్లను అట్టహాసంగా దాఖలు చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజేపి తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకిదిగిన మారబోయిన రవికుమార్‌యాదవ్ భారీర్యాలితో నామినేషన్ దాఖలు చేశారు. నిన్నటి వరకు క్షణక్షణం ఉత్కంఠ భరితంగా సాగిన బీపాం కేటాయింపులో బిజేపి అభ్యర్థికే ఇక్కడ టికెట్ దక్కింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ శేరిలింగంపల్లి,కూకట్‌పల్లి నియోజకవర్గాలకు కేటాయించాలని పట్టుదలతో ఉండటంతో ఇప్పటి వరకు తీవ్ర జాప్యం జరిగింది. గురువారం రాత్రి బిజేపి అధిష్టానం నుంచి పిలుపు రావడంతో రవికుమార్ వర్గీయులలో సందడి నెలకొంది.దీంతో భారీ ర్యాలితో నామినేషన్‌ను దాఖలు చేశారు. మాజీ పార్లమెంట్ సబ్యుడు కొండా విశ్వేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్, మాజీ కార్పొరేటర్లు బొబ్బ నవతారెడ్డి, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డిలతో కలిసి రవికుమార్ నామినేషన్ దాఖలు చేశారు. తన నామినేషన్‌ను ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రెడ్డికి సమర్పించారు. ఈ సందర్భంగా మీడి యాతో రవికుమార్ మాట్లాడుతూ..తొమ్మిదివేల కోట్ల తో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న అరికెపూడి గాంధీ ఏంచేశారో చూపాలన్నారు.

బహదూర్‌పుర నియోజకవర్గం ఎంఐఎం అభ్యర్థి మహ్మద్ ముజీన్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ధశరధ్ సింగ్ రాథోడ్‌కు నామినేషన్ పత్రం అందజేస్తున్న దృశ్యం

గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేళ్లే ముందు తన పార్టీ కార్యాలయం ముందు సర్వమత ప్రార్థనలు చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి నందకిషోం వ్యాస్(బిలాల్)ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆర్వీమహేందర్ కుమార్,ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్

రాజ్యాధికారమే లక్ష్యంగా నవరంగ్ కాంగ్రెస్ పార్టీ చరిత్రను సృష్టిస్తుంది

సైఫాబాద్, నవంబరు 10 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో 119 స్థానాల్లో నవరంగ్ కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తున్నదని ప్రకటించింది. కాగా కొన్ని రాజకీయ పార్టీల వత్తిడి మేరకు జెఎసిగా ఏర్పడి అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని రాజ్యాధికార లక్ష్యంగా తమ పార్టీ చరిత్రను సృష్టిస్తుందని పార్టీ అధ్యక్షుడు షేక్ జలీల్ తెలిపారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం, సామాజిక సౌభ్రాతృత్వం కోసం, అందరికి కూడు, గూడు, గుడ్డ, విద్య, వైద్యం, ఆర్థికాభివృద్ధి, పేదరికం నిర్మూలన, మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు, ముస్లింలకు 12 శాతం కేటాయిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ, రాచరిక, దొరల పాలన కొనసాగుతున్నదని ఆరోపించారు. స్వాతంత్ర్య సమర యోధులు, తెలంగాణ అమర వీరుల ఆత్మగౌరవాన్ని నవరంగ్ పార్టీ ఆవిష్కరిస్తుందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్రమోదీ వల్ల దేశం పూర్తిగా ప్రైవేటు పరం అవుతున్నదని, 'మోదీ హఠావో దేశ్‌కు బచావో' అనే నినాదంతో బిజెపిలోని మతతత్వ శక్తులను ఓడించాలని పిలుపునిచ్చారు. ఎంఐఎం, బిజెపి నాయకులు తమ పార్టీ అభ్యర్థులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని, తక్షణమే గన్‌మెన్‌లను కేటాయించాలని ఆయన ఎన్నికల కమిషనర్‌ను కోరారు. వక్ఫ్ బోర్డుకు సంబంధించిన 70 వేల ఎకరాల భూమిని ఎంఐఎం నాయకులు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. తమ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

ప్రజల గుండెల్లో దేవర కరుణాకర్‌ది సుస్థిర స్థానం

మెహిదీపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త : ప్రజలగుండెల్లో దేవర కరుణాకర్ సుస్థిర స్థానం సంపాదించుకున్నారని వివిద రాజకీయ పార్టీలకు చెందిన నేతలు కొనియాడారు. గుడిమల్కాపూర్ డివిజన్ ఉప్పర బస్తీలో సగర సంఘం ఆధ్వర్యంలో ఆయన 59వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలుర్పించిన అనంతరం వివిద పార్టీలకు చెందిన నేతలు దేవర శ్రీనివాస్, దేవర వంశీ, కోడూరు శ్రీదర్‌సాగర్, నాగారం వేణుగౌడ్‌లు మాట్లాడారు. కార్పొన్, నాంపల్లి నియోజకవర్గాల ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. పార్టీలకు అతీతంగా పనిచేసి గుడిలమల్కాపూర్ డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత ఆయన చెందుతుందన్నారు. బిజెపి పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్త స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం, ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం పనిచేసేవారన్నారు. కార్పొన్‌లోని ఆర్యసమాజ్ వద్ద ఆధ్యాత్మిక సనాతన ధర్మ ప్రవచనం భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సందేశ్ యాదవ్, వెంకటేష్‌సాగర్, ప్రభుపూజారి, పవన్‌సింగ్ సంగరం సంఘం ప్రతినిధులు ఉన్నారు.

కార్పొన్ సెగ్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి మిత్ర కృష్ణ నామినేషన్

మెహిదీపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త : కార్పొన్ సెగ్మెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మిత్ర కృష్ణ శుక్రవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా కార్పొన్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన నివాసం వద్దకు చేరుకొని మిత్ర కృష్ణ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జియాగూడ రంగనాథస్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన నామినేషన్ ర్యాలీ కార్యకర్తల నినాదాలతో మారుమోగింది. ఈ సందర్భంగా కార్పొన్ పరిసరాలన్ని గులాభీమయమైనాయి. భారీ గజమాలతో స్వాగతం పలికిన కార్యకర్తలు దర్బార్ మైసమ్మ దేవాలయ చౌరస్తా నుంచి గోల్కొండ తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి కొమరయ్యకు అందజేశారు. అనంతరం మిత్ర కృష్ణ మాట్లాడుతూ..తెలంగాన ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. కార్పొన్ నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగుర వేసి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గిఫ్ట్‌గా ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు.

కుటుంబ పాలనకు స్వస్తి చెప్పాలి : శ్రీగణేష్

విలేకర్ల సమావేశంలో కంటోన్మెంట్ బిజెపి అభ్యర్థి శ్రీగణేష్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు రామక్రిష్ణ, జంపనప్రతాప్, సదాకేశవ రెడ్డి, కొంతం దీపిక తదితరులు

కంటోన్మెంట్, నవంబర్ 10 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో, కంటోన్మెంట్ నియోజకవర్గంలో కొనసాగుతున్న కుటుంబ పానలకు ప్రజలు స్వస్థి చెప్పేందుకు ఈ ఎన్నికల్లో బిజెపి పార్టీని గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి కట్టుగా పనిచేయాలని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బిజెపి అభ్యర్థి ఎన్.శ్రీగణేష్ తెలిపారు. శుక్రవారం కంటోన్మెంట్ బిజెపి అభ్యర్థిగా నామినేషన్ ఆయన దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శ్రీగణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి 15 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నామన్నారు. బిజెపి అధిష్టానం తన గుర్తించి బిజెపి టికెట్ కెటాయించడం అభినందనీయమన్నారు. తమను గెలిపిస్తే కంటోన్మెంట్ అభివృద్ధికి పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటేడ్ మెంబర్ జె.రామక్రిష్ణ, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపనప్రతాప్, సదాకేశవరెడ్డి, బానుక నర్మధ మల్లికార్జున్, అనురాధ రామక్రిష్ణ,బిజెపి నాయకులు బి.ఎన్.శ్రీనివాస్, బానుక మల్లికార్జున్, కొంతం నరేశ్, గోనె సత్య నారాయణ,మహేశ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సనత్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటా నీలిమా నామినేషన్

సంజీవరెడ్డి నగర్, నవంబర్ 10, ప్రభాతవార్త : సనత్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. మొదట బల్కంపేట్ ఎల్లమ్మ తల్లి ఆలయంలో నామినేషన్ పత్రాలు తీసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు నీలిమ విజయం సాధించాలని ఆశీర్వదించారు. అనంతరం మోండ మార్కెట్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నుంచి నామినేషన్ కోసం భారీ ర్యాలీ నిర్వహించారు. ఇందిరా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. రామ్ గోపాల్‌పేట్‌లోని దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మోండ మార్కెట్ నుండి ప్రారంభమైన ర్యాలీ రామ్‌గోపాల్‌పేట, ప్యాట్నీ సెంటర్ మీదుగా జిహెచ్ఎంసి కార్యాలయానికి చేరుకుంది. ర్యాలీలో భారీగా మహిళలు యువకులు పాల్గొన్నారు. అనంతరం జిహెచ్ఎంసి కార్యాలయంలో తన నానినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటా నీలిమ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సీటు కేటాయించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే అవినీతి రహిత పాలన అందిస్తానని, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూసుకుంటానని హామీ ఇచ్చారు. గత తొమ్మిది సంవత్సరాలుగా అహంకారపూరిత పాలనకు ముగింపు పలకాల్సిన అవసరం వచ్చిందని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

సికింద్రాబాద్, నవంబర్ 10 ప్రభాతవార్త : సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సీతాఫల్‌మండికి చెందిన సీనియర్ నాయకుడు నోముల ప్రకాశరావు గౌడ్‌తో పాటు ఏ,బీ బ్లాల్ కమిటీల అధ్యక్షులు జగదీశ్వర్, ప్రవీణ్‌లాల్ మరి కొంతమంది నేతలు మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. నోముల ప్రకాశ రావు గౌడ్ అభ్యర్థన మేరకు డిప్యూటీ స్పీకర్ పద్మా రావు గౌడ్ ఆయన నివాసానికి వెళ్ళి అక్కడి నుండి మంత్రి కేటీఆర్ వద్దకు వెళ్ళారు. ఆయన వీరికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ముగిసిన నామినేషన్ల పర్వం

నేటి నుండి 15 వరకు నామినేషన్ ఉపసంహరణ

ముషీరాబాద్ రిటర్నింగ్ అధికారి లక్ష్మీ నారాయణ

ధర్నాచౌక్, నవంబర్ 10, ప్రభాతవార్త: ఈనెల 3న ప్రారంభమయిన నామి నేషన్ల పర్వం శుక్రవారంతో ముగిసింది. నేటి నుండి ఈనెల 15 వరకు నామినేషన్ల ఉవసంహారణకు అవకాశం ఉందని ముషీరాబాద్ రిటర్నింగ్ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. బీఆర్ఎస్ నుండి ముఠా గోపాల్, కాంగ్రెస్ నుండి ఎం.అంజన్‌కుమార్ యాదవ్, బీజేపీ నుండి పూస రాజు, సీపీఎం నుండి ఎం.దశ రథ్, బీఎస్పీ నుండి ఏ.నరేందర్, ప్రజా ఎక్తా పార్టీ నుండి ఎస్.రవి, జైమహాభారత్ పార్టీ నుండి హేమలత, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ను

రసాభాసగా మారిన బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

కంటోన్మెంట్, నవంబర్ 10 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం మోండా డివిజన్‌లోని రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో శుక్రవారం బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన సిబ్బందికి స్థానిక బస్తీ వాసులు లాస్యకు మంగళహారతులు, పూలమాలలతో ఘనంగా సత్కరించి తమ ఓటు మీకే వేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గం ఎన్నికల అడిషనల్ ఇన్‌ఛార్జి గజ్జెల నాగేశ్‌కు బస్తీలో పట్టుంది. లాస్య ప్రచారానికి రాలేదు ఎందుకని అభిమానులు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న గజ్జెల నాగేశ్ బస్తీలో పాదయాత్ర జరుపుతున్న లాస్య వద్దకు మీ విజయానికి తాము ఎంతో కృషి చేస్తున్నామని, రోజు వారి ప్రచార కార్యక్రమాలపై తమకు సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని అభ్యర్థిపై మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నర్సింహ్మ ముదిరాజ్‌పై అగ్రహం వ్యక్తం చేశారు. దాంతో అభ్యర్థి లాస్య మనస్తాపం చెంది తన ప్రచారాన్ని మధ్యలోనే ముగించుకొని వెళ్లిపోయారు. దీంతో బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు అందోళనకు గురైయా య్యరు. బస్తీల వారిగా, డివిజన్ల వారిగా ఎన్ని గ్రూప్ రాజకీయాలు ఉన్నప్పటికి అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరు సహకరించాలని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నచ్చజెప్పిన నాయకుల్లో మార్పు రావడం లేదని చర్చించుకున్నారు.

ఇంటర్‌స్కూల్ స్టోరిటెల్లింగ్ కాంపిటేషన్‌తో సందడిగా మారిన పాఠశాల

సర్టిఫికెట్లు అందుకున్న విధ్యార్థులతో ఉపాధ్యాయులు

తార్నాక, నవంబర్ 10 ప్రభాతవార్త: అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన వివిధ పోటీలతో స్కూల్ కళాకారులతో సందడిగా మారింది. ఇంటర్ స్కూల్ స్టోరిటెల్లింగ్ కాంపిటేషన్,మ్యాజికల్ ఒడిస్సీ వంటి ఈవెంట్స్ నిర్వహించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో 34 స్కూల్స్‌ల నుంచి వచ్చిన విధ్యార్థులు వివిధ విభాగాల్లో తమ ప్రతిభకనబరిచారు. నర్సరీ కథ పాత్రలు, భారతీయ జానపద కథలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫౌండర్ వైస్ చైర్మన్ పి.ఎల్.శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ విధ్యార్థులతో కథ చెప్పించడం గొప్ప ఆలోచన అన్నారు. వారి జ్ఞానాన్ని ఒకదానితో ఒకటి అల్లిన దారం అని కొనియాడారు.ప్రిన్సిపల్ జి.వనజ మాట్లాడుతూ రేపటి భవిష్యత్తులో కథలను రూపొందించే కథకులను పెంపొందించడం కోసం ఇలాంటివి దోహదపడుతాయన్నారు. కరస్పాండెంట్,ఎవిఐఎస్అండ్ ఆర్‌జిఆర్ సిద్దాంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్, అలేఖ్యప్రతాప్ తధితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ఫౌండేషన్ స్టేజ్ కోఆర్డినేటర్ స్మిత, ఆమె టీమ్‌ను స్కూల్ ప్రిన్సిపల్ అభిందించారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలను చేపడుతామని ప్రిన్సిపల్ చెప్పారు.

ముదిరాజ్‌ల మద్దతు బిఆర్ఎస్ పార్టీకే

విద్యావంతుల వేదిక చైర్మన్ ప్రొఫెసర్ దినేష్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ దినేష్‌కుమార్

హైదరాబాద్, నవంబర్ 10,ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్ విద్యావంతుల వేదిక భారతీయ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)కు పూర్తి మద్దతునిస్తుందని చైర్మన్ కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ సి.హెచ్.దినేష్‌కుమార్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముదిరాజ్ మహా సభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్, అల్లుడు జగన్ ముదిరాజ్‌లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడేవరకు 67ఏళ్లలో జరగని ముదిరాజ్‌ల అభివృద్ధి తొమ్మిదిన్నర ఏళ్లలో జరిగిందన్నారు. కెసిఆర్ నాయత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదిన్నరేళ్లుగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ఆర్థిక చేయూతనిచ్చి అదుకోంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత,సమగ్ర కుటుంబసర్వే ద్వారా ముదిరాజ్‌లను బిసిలకులాల్లో అతిపెద్ద సమాజిక వర్గంగా గుర్తించి వారికి రకరకాల సంక్షేమ పథకాలు రూపొందించి అభివృద్ధి పథకంలో నడిపిస్తున్నందన్నారు. కావున ముదిరాజ్‌ల అభివృద్ధిని ఆకాంక్షిస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని తాము నిర్ణయించుకున్నామని ఆయన పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌కు ఓట్లు వేసి అభివృద్ధికి సహకరించాలి

గుర్రం పవన్‌కుమార్ గౌడ్

సికింద్రాబాద్, నవంబర్ 10 ప్రభాతవార్తః సనత్‌నగర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి సాధించిందని, మరింత అభివృద్ధి జరుపడం కోసం మంత్రి, సనత్‌నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఓట్లువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్ కోరారు. చిలకలగూడలోని మజీద్ ఈ జమీల్ బిన్ ఉస్మాన్ మసీదులో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు శుక్రవారం మత పెద్దలను కలిసి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సనత్‌నగర్‌లో ఆలయాలు, మసీదులు, చర్చిలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు.

యువతరం బీఆర్ఎస్ వైపు.. ముచ్చటగా
మూడోసారి విజయం ఖాయం: అరికెపూడి గాంధీ

బిఆర్ఎస్‌పార్టీలో చేరిన యువకులకు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త : యువతరం చూపు బీఆర్ఎస్‌పార్టీవైపే ఉందని, హ్యాట్రిక్ విజయం సాధించటం ఖాయమని శేరిలింగంపల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధి లోని జనప్రియ నగర్, గంగారం గ్రామానికి చెందిన బిజేపి,కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తఉ, యువకలు, హఫీజ్‌పేట్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు గౌతంగౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు భగత్ ముదిరాజ్, శ్రవణ్ ముదిరాజ్ ఆధ్వర్యం లో పలువురు బిఆర్ఎస్‌లో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన యువకులకు ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రికేటీఆర్ సహాయ,సహకారంతో అభివృద్ధి సంక్షేమం అనే నినాదంతో 9వేల కోట్ల రూపాయల నిదులతో నియోజకవర్గాన్ని ప్రగతిపధంలో నడిపించామన్నారు. రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్షయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు ఆయన తెలిపారు. అత్యధిక మెజారిటీతో విజయం సాధించటం ఖాయమన్నారు. సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా కేసీఆర్ చేసిన సంక్షేమమే తమను గెలిపిస్తుందన్నారు. కేసీఆర్ భీమా ప్రతి ఇంటికి ధీమా అని, అందరికి సన్నబియ్యం, అసరా పెన్షన్లుపెంపు, దివ్యాంగుల పెన్షన్ పెంపు, 4వందలకే గ్యాస్ సిలెండర్ ఇవ్వడం గొప్పవిషయమాన్నరు. అర్హులైన పేదమహిళలందరికీ ప్రతి నెల 3వేల రూపాయల జీవన భృతి అందించటం జరుగుతుందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో గెలిస్తే వచ్చే ఐదేళ్ల కాలంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి ఏం చేయబోతున్నామన్న పూర్తి ప్రణాళికను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన ముఖ్యనాయకులలో పడాల సాయికిరణ్ నాయుడు, మల్లేశ్ ముదిరాజ్,కృష్ణముదిరాజ్,మధు ముదిరాజ్,స్వామి,జానీ, బాబు,కొండారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రంజిత్‌రెడ్డి, రఘురెడ్డి, మధు, నరసింహా,నాగేశ్వరరావు,చిన్నా,సత్తిబాబు, మహేశ్, బరత్ కుమార్, శివప్రసాద్, విఘ్నాష్,సంతోశ్, వంశీ,నరేవ్,కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, సూరిబాబు, నరసింహాచారి, వీరబాబుచారి, రవి,సంతోశ్,ప్రదీప్,కృష్ణ,గిరి,నరేశ్, శివ ,శ్రీకాంత్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ పార్టీ నాయకులు ఉరిటి వెంకట్రావు,కంది జ్ఞానేశ్వర్, రాజు, బగత్‌ముదిరాజ్,గోపి,శ్రవన్,వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇంటింటి ప్రచారం.. శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి అరికెపూడి గాంధీ ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళహారతులతో ప్రభుత్వ విప్ గాంధీకి ప్రజలు అపూర్వ స్వాగతం పలుకుతున్నారు. అడుగడుగునా నీరాజనాలు అందిస్తున్నారు. శుక్రవారం చందానగర్ డివిజన్ పరిధిలోని శంకర్‌నగర్‌లోగల శ్రీసిద్ది వినాయక దేవాయలంలో కార్పొరేటర్ మంజుల రఘునాద్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి అరికెపూడి గాంధీ ప్రత్యేక పూజలు చేసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. సబ్బండ వర్గాలకు అనుకూలంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో రూపొందించారని, ఎన్నికలలో బీఆర్ఎస్ ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుభంద సంఘాల ప్రతినిదులు పాల్గొన్నారు.

భారీ ర్యాలీతో వచ్చి నామినేషన్ వేసిన ప్రకాశ్‌గౌడ్

రాజేంద్రనగర్‌లో నా గెలుపును ఎవరూ అడ్డుకోలేరు

జనసంద్రమైన రాజేంద్రనగర్-అత్తాపూర్ రోడ్లు

ఆర్.ఓ మల్లయ్యకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న రాజేంద్రనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి టి.ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, నవంబర్ 10 ప్రభాతవార్త : వేలాది మంది బిఆర్ఎస్ కార్యకర్తల జయ జయ ధ్వనుల మధ్య, భాజా బజంత్రీలతో 7.కిలో మీటర్ల దూరం భారీ ర్యాలీతో ఆర్.ఓ కార్యాలయంకు వచ్చిన రాజేంద్రనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి టి.ప్రకాశ్‌గౌడ్ తన నామినేషన్ వేశారు. రాజేంద్రనగర్‌లోని ఉదుంగడ్డ, దుర్గానగర్, ఆరాంఘర్, శివారంపల్లి, డైరీఫాం, అత్తాపూర్ ప్రాంతాలలోని రోడ్లన్నీ బిఆర్ఎస్ కార్యకర్తల బైక్ ర్యాలీలతో నిండిపోయాయి. ఎటు చూసినా గులాబీ జెండాలే కనిపించాయి. జై తెలంగాణ... జైజై తెలంగాణ... ప్రకాశ్ గౌడ్ నాయకత్వం వర్ధిల్లాలి, వాడెవ్వడు, వీడెవ్వడు ప్రకాశన్నకు అడ్డెవ్వడూ... అంటూ పెద్ద పెట్టున కార్యకర్తలు నినదించారు. నామినేషన్ వేసిన తరువాత ప్రకాశ్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ రాజేంద్రనగర్ గడ్డపై ఎన్నికల బరిలో నేనున్నన్ని రోజులు నా గెలుపును ఎవరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. గత 15.ఏళ్లుగా ఈ గడ్డ అభివృద్ధి కోసం నేను పడిన శ్రమ, కష్టంను ఈ ప్రాంత ప్రజలు కళ్లారా చూశారని, మూడు సార్లు ఎన్నికల బరిలో నిలిస్తే అండగా నిలిచి, ఆశీర్వదించారని తెలిపారు. ఈ సారి సైతం నన్నే గెలిపించి నాలుగోసారి అసెంబ్లీకి పంపిస్తారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కుగ్రామాలను హైటెక్ సిటీకి ధీటుగా మార్చామని, చేసిన అభివృద్ధి కళ్లతోని చూశాకే నాకు ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. ఇన్నాళ్లు ఇళ్లకే పరిమితమైన ఇతర పార్టీల నాయకులు ఇప్పుడు వచ్చి ఓట్లడిగితే ప్రజలు ఎలా వేస్తారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేసిన సంక్షమ పతకాలను అర్హులందరికి అందించానని, వారంతా ఓట్లేసినా నేను బంపర్ మెజారిటీతో గెలుపొందుతానన్నారు. ఆసరా పించన్లు, కళ్యాణలక్ష్మీ/ షాదీ ముబారక్, కేటీఆర్ కిట్లు, సీఎం సహాయ నిధి, రైతు బంధు, రైతు భీమా వంటి పతకాల లబ్దిదారులు 2.లక్షల మంది ఉంటారని, వీరందరి ఓట్లు నాకే పడుతాయన్న నమ్మకం నాకుందని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, గండిపేట మడల బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మ, సీనియర్ నేతలు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, గొల్ల నాగేష్ యాదవ్, బండ్లగూడ జాగీర్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, నార్సింగి మున్సిపల్ ఛైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి, వైస్ ఛైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు శివారెడ్డి, సునితా గణేష్, విజిత ప్రశాంత్ యాదవ్, అరుణజ్యోతి, ఉషారాణి, మణికొండ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములుతో పాటు వేలాది మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి : నరేందర్ ముదిరాజ్

పుప్పాలగూడ నుంచి రాజేంద్రనగర్ వరకు భారీ ర్యాలీ

రాజేంద్రనగర్ అసెంబ్లీ ఆర్.ఓకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్

నార్సింగి, నవంబర్ 10 ప్రభాతవార్త : మణికొండ మున్సిపల్ పుప్పాలగూడలోని శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసుకొని, 10.కిలీ మీటర్ల దూరం భారీ బైక్ ర్యాలీతో రాజేంద్రనగర్ ఆర్‌డిఓ కార్యాలయానికి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ తన నామినేషన్ పత్రాలు ఆర్.ఓ మల్లయ్యకు అందజేశారు. దారి పొడువనా కార్యకర్తలు కాంగ్రెస్ జిందాబాద్... జై తెలంగాణ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలే రాజేంద్రనగర్‌లో నన్ను భారీ మెజారిటీతో గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. గత దశాబ్ద కాలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనకు ప్రజలు విసిగిపోయారని, ఇప్పుడు కాంగ్రెస్ పాలన కోసం ఎదిరి చూస్తున్నారని తెలిపారు. అధికార పార్టీ ఎమ్మెల్యే మూడు మార్లు గెలిచినా రాజేంద్రనగర్‌లో అభివృద్ధి చేయలేదని, తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే దశ మార్చి చూపిస్తానని తెలిపారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, కర్నాటకలో వలే తెలంగాణలో సైతం కాంగ్రెస్ సర్కారు ఏర్పడి తీరుతుందన్నారు. అధికార పార్టీ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు వాటిని దాటుకొని హస్తం గుర్తుకు ఓట్లేసి గెలిపించిబోతున్నారని కస్తూరి నరేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు గండయ్య ముదిరాజ్, అశోక్ యాదవ్, అశోక్ కుమార్, శిశుపాల్‌సింగ్, వినోద్, వేణుగౌడ్, రాము, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గోషామహాల్ నియోజకవర్గంలో విధించిన ఆంక్షలను తొలగించాలి

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌కు వినతి పత్రం అందచేస్తున్న బిజెపి అభ్యర్థి రాజాసింగ్,కార్పొరేటర్ గొంటి శంకర్‌యాదవ్,గొల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి.పాండుయాదవ్,బిజెపి నాయకులు ఓంప్రకాష్

గన్‌ఫౌండ్రి, నవంబర్ 10 ప్రభాతవార్త: దీపావళి పండుగను పురస్కరించుకుని నగర పోలీసులు గోషామహాల్ నియోజకవర్గంలో విధించిన అంక్షలను తొలగించాలని కోరుతూ గోషామహాల్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి టి.రాజాసింగ్ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్‌కు విజ్ఞప్తి చేశారు.ఈమేరకు శుక్రవారం జిహెచ్ఎంసి బిజెపి ఫ్లోర్ లీడర్ గొంటి శంకర్‌యాదవ్, గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి.పాండుయాదవ్, తెలంగాణ బిజెపి దళిత మోర్చ ఉపాధ్యక్షులు ఓంప్రకాష్‌బిస్వాతో కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సాకును చూపుతూ పోలీసులు నియోజకవర్గం పరిధిలోని బేగంబజార్,కోఠి,సుల్తాన్‌బజార్, అబిడ్స్,ఫీల్‌ఖానా తదితర ప్రాంతాలల్లో పోలీసులు రాత్రి 10గంటల తరువాత షాపులను మూసి వేయిస్తున్నట్లు ఆరోపించారు. దీపావళి పండుగ సందర్భంగా వ్యాపారులు తమ షాపులను శుభ్రం చేసుకోవడం జరుగుతుంది. హిందు వులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే దీపావళి పండుగ సందర్భంగా పూజ సామాగ్రిలను కొనుగోలు చేయడం ఆనావాయితీగా వస్తుందన్నారు. కాని పండుగ సందర్భంగా విధించిన ఆంక్షలన తొలగించే విధంగా పోలీసులకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌ను కోరారు.అందుకు సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.

పరిపాలన పారదర్శకంగా సాగాలంటే అన్నిశాఖల సమన్వయం అవసరం

విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.రామేలింగేశ్వరరావు

న్యాయ విద్యార్థులకు సర్టిఫికేట్లను ప్రదానం చేస్తున్న విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.రామేలింగేశ్వరరావు

చిక్కడపల్లి, నవంబరు 10 ప్రభాతవార్త: రాష్ట్రంలో పరిపాలన పారదర్శకంగా సాగాలంటే అన్నిశాఖల సమన్వయంతో పనిచేసినప్పుడే సాధ్యమవుతుందని హైకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ ఎ.రామలింగేశ్వర రావు అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.లా కళాశాల ఆధ్వర్యంలో లీడ్ ఇండియా, నల్సా సహకారంతో 'పౌరుడు-సెంట్రిక్ గవర్నెన్స్-పారదర్శకత అవసరం-ముందున్న సవాళ్ళు, స్ట్రాటజీల సంస్కరణల-హైబ్రీడ్ మోడ్' అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సెమినార్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు మాట్లాడారు. రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే పరిపాలన చాలా ముఖ్యమని, పరిపాలన పారదర్శకత ఎవరు చూడాలి, ఇది ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని అన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా ఉన్నప్పుడు మాత్రమే పరిపాలన పారదర్శకంగా ముందుకు సాగుతుందన్నారు. ఇందుకు న్యాయ విద్యార్థులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. డైరెక్టర్ రత్న మాట్లాడుతూ మూడు రోజుల అంతర్జాతీయ సెమినార్‌లో అర్థవంతంమైన చర్చలు, సందేశాలు నివృత్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఇదే పట్టుదలతో అధ్యాపకులు మరింత అద్భుతంగా న్యాయవ్యవస్థ పట్ల అవగాహనతో ముందుకు రావాలన్నారు. అంబేద్కర్ విద్యాసంస్థల డైరెక్టర్ రిషికాంత్ మాట్లాడుతూ అంతర్జాతీయ సెమినార్‌ను మూడు రోజుల పాటు నిర్వహించడం గొప్పదని అన్నారు. ఐసిఎఫ్ఏఐ లా స్కూల్ పూర్వడీన్ ప్రొఫెసర్ డాక్టర్ వి.హేమలతదేవి మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగాన్ని మనం రాసుకున్నందుకు దేశంలో ప్రతిపౌరుడు భారతీయుతమైన విమర్శనలను, సూచనలను ఆహ్వానించాలన్నారు. అన్నిరంగాల్లో 100శాతం పారదర్శకత అవసరమన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, కెనెట్ స్పీకర్ ప్రొఫెసర్ వి.హేమలతాదేవి, అంబేద్కర్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ సృజన మాట్లాడుతూ మూడు రోజుల అంతర్జాతీయ సెమినార్‌లో జరిగిన అద్భుతమైన చర్చలు, ప్రసంగాలు అర్థవంతంగా సాగాయని, వివిధ దేశాలకు చెందిన విశ్వ విద్యాలయాలు, కళాశాలకు చెందిన వారు పాల్గొన్నారన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి పివి.రమణకుమార్, కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ పద్మజ నలిని, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు పది నామినేషన్లు దాఖలు

సికింద్రాబాద్, నవంబర్ 10 ప్రభాతవార్త : సికింద్రాబాద్ నియోజకవర్గం కోసం శుక్రవారం పది నామినేషన్‌లు దాఖలు అయ్యాయి. పాట పార్టీ నుంచి కంటె శ్రీనివాస్, తెలంగాణ ప్రజా జీవన రైతు పార్టీ నుంచి చరణ్ వల్పరాజ్, బీఎస్‌పీ నుంచి ప్రకాష్ ఆర్. వేల్పుల, అలయన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్‌పార్టీ నుంచి బి. మంజుల, యుగ తులసి పార్టీ నుంచి వి. రమేష్‌కుమార్, ఇండిపెండెంట్‌లుగా బక్కురి నర్సింగ్‌రావు, ఆదం శృజన్‌కుమార్, పి. భవానిలు నామినేషన్‌లు దాఖలు చేశారు.

వార్త CLASSIFIEDS వార్త

PLOTS FOR SALE

★ Diwali Dhamaka Offer: Mumbai Highway Facing, DTCP & RERA Approved, Residential Villa Plots @ Sadashivpet, Clear title, Resale Assurance, Agents welcome Ph: 9381305267.

(Ro.No.841)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసలిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

కాంగ్రెస్‌లో చేరిన నల్లకుంట బిఆర్ఎస్ నాయకులు



రోహిన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్, రాజుగౌడ్ తదితరులు, చిత్రంలో మురళీకృష్ణ తదితరులు

హైదరాబాద్, నవంబరు 10 ప్రభాతవార్త : అంబర్‌పేట నియోజకవర్గం, నల్లకుంట డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.నల్లకుంట డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్, బి.రాజుగౌడ్‌లు అంబర్‌పేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.మురళీకృష్ణ, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చార్మినార్ కాంగ్రెస్ అభ్యర్థిగా మహ్మద్ ముజీబుల్లా ఫరీఫ్ నామినేషన్

చార్మినార్, నవంబరు 10 ప్రభాతవార్త : చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా పాతబస్తీ మూసాబౌలి ప్రాంతానికి చెందిన మహ్మద్ ముజీ బుల్లా షరీఫ్ నామినేషన్ దాఖలు చేశారు.కాంగ్రెస్ అభ్యర్థి మహ్మద్ ముజీబుల్లా షరీఫ్ నామినేషన్ పత్రాలను చార్మినార్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టి.వెంకన్నకు అందజేశారు. పలువురు కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బిసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా బొల్లా మహేందర్

మహేందర్‌కు నియామకపత్రం అందిస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ

హైదరాబాద్, నవంబర్ 10,ప్రభాతవార్త: బిసిహక్కుల పోరాట సమితి తెలంగాణ అధ్యక్షుడిగా బొల్ల మహేందర్ నియ

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి నియోజకవర్గ ఆర్య వైశ్యుల మద్దతు

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి హారతి పడుతున్న మహిళలు

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి హారతి పడుతున్న మహిళలు

వనస్థలిపురం, నవంబర్ 10 ప్రభాతవార్త: ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో నిర్వహించిన ఆర్య వైశ్య ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశులకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉందన్నారు. ఆర్యవైశులకు ఉప్పల్ భాగాయత్ దగ్గర 5 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని, ఆర్యవైశ్య పూర్వీకులు ఇచ్చిన సేవా స్ఫూర్తిని నేటితరం మరింత ఇనుమడింపజేయాలన్నారు. ఆర్యవైశ్యులు అంటేనే సేవా రంగాల్లో ముందుంటారనే భావన సమాజంలో నెలకొందన్నారు. ఆర్య వైశ్యుల అభ్యున్నతి కోసం కృషి చేస్తానన్నారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి విషయానికి వస్తే ఎల్బీనగర్ చౌరస్తా అని ప్రీ సిగ్నల్ చౌరస్తాగా మార్చడం జరిగిందన్నారు. 658 కోట్ల రూపాయల వ్యయంతో ఎస్.ఆర్.డి.పీ.పనులు, ఎల్.బి.నగర్ జంక్షన్ వద్ద కుడి,ఎడమ ఫ్లై ఓవర్లు,అండర్ పాసులు,నాగోల్ జంక్షన్ ఫ్లై ఓవర్,కామేనిని జంక్షన్ వద్ద రెండువైపులా ఫ్లై ఓవర్లు, చింతల కుంట జంక్షన్ వద్ద అండర్ పాస్,బైరమల్‌గూడ (ఆలేఖ్య టవర్స్) జంక్షన్ వద్ద రెండు ఫ్లైఓవర్లు నిర్మించడం జరిగింది.ప్రస్తుతం ఆలేఖ్య టవర్స్ వద్ద సెకండ్ లెవెల్ నూతన స్కై ఫ్లైఓవర్ నిర్మాణ పనులు తుదిదశకు చేరుకుందన్నారు. రాబోయే రోజుల్లో మెట్రో రైలును హయత్‌నగర్ వరకు పొడిగించడానికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఉంటున్న వారికి 58,59 జీ.ఓ. తీసుకు వచ్చామని తెలిపారు. 118 జీ.ఓ. తెచ్చి రిజిస్ట్రేషన్ సమస్యలను తొలగించమన్నారు. కొత్తపేట ఫ్రూట్‌మార్కెట్ స్థలంలో 1200 కోట్ల రూపాయల వ్యయంతో 1000 పడకల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించడం జరుగుతుందని, బస్తి దవాఖానాల ఏర్పాటు, నాగోల్ ఫతుళ్ళ గూడ వద్ద అంతర్జాతీయ స్థాయిలో స్మశానవాటిక నిర్మాణం జరిగిందన్నారు. వనస్థలిపురం ఆటోనగర్ వద్ద అంతర్జాతీయ స్థాయిలో బస్ టెర్మినల్ నిర్మిస్తామన్నారు.. నియోజకవర్గం లో ఉన్న పార్కులు దేశంలో మరెక్కడా లేవని స్పష్టం చేశారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గన్నీ ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను దేశంలో ఎక్కడా లేవని అన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి, నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీ నారాయణ, నాయకులు ముద్దగోని రామ్మోహన్‌గౌడ్, క్యామ మల్లేష్, ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, చింతల రవికుమార్, బిల్లకంటి కిరణ్‌కుమార్, పలువురు ఆర్యవైశ్య సంఘ సభ్యులు, పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రతిఇంటికి సంక్షేమ పథకాలు : సుధీర్‌రెడ్డి

ఎల్‌బినగర్, ప్రభాతవార్త: ప్రభుత్వ సంక్షేమ పథకాలు నియోజకవర్గంలోని ప్రతిఇంటికి చేరుకున్నాయని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. చైతన్యపురి డివిజన్ మున్సిపల్‌కాలనీ, ఇంద్రానగర్‌కాలనీలలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విటల్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుదీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రచారంలో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ స్వాగతం పలుకుతున్నారని అన్నారు. కార్యకర్తల సమిష్టి కృషితో ఎల్బీనగర్‌లో గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తోట మహేష్‌యాదవ్, డాక్టర్ బి.విజయరంగా, చంద్రశేఖర్‌రెడ్డి, తులసీదాస్, త్రివేది, పవన్, గట్టు శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి, రమణరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వీరన్నయాదవ్, నరేష్, చిన్నయాదవ్, మోహన్, బోడేపూడి జ్యోతి, సంగీత, పావని, జయశ్రీ, అనిత, సరిత, పాల్గొన్నారు.

మహేశ్వరం బిఆర్ఎస్ అభ్యర్థిగా సబితారెడ్డి నామినేషన్ దాఖలు

తీగల కృష్ణారెడ్డి, అనితారెడ్డి, ఎగ్గే మల్లేషం, దయానంద్‌గుప్తలతో కలిసి నామినేషన్‌కు తరలివెళ్తున్న సబితారెడ్డి

సరూర్‌నగర్, నవంబర్ 10 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం వేకువ జామునే తన రెండవ కుమారుడు పట్లోళ్ళ కౌశిక్‌రెడ్డితో కలిసి స్వగ్రామం కౌకుంట్లకు వెళ్ళిన సబితా ఇంద్రారెడ్డి అక్కడ తన భర్త మాజీ మంత్రి స్వర్గీయ ఇంద్రారెడ్డి సమాధి వద్ద నామినేషన్ పత్రాలను ఉంచి ప్రార్థించిన అనంతరం నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరి, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో ఆమె జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి, ఆలయ ఛైర్మన్ నల్ల రఘుమారెడ్డి తదితరులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కర్మన్‌ఘాట్ టెంపుల్ వద్దకు చేరుకున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల కోలాహలం మధ్య నామినేషన్ కార్యక్రమానికి అట్టహాసంగా బయలు దేరారు. ఈ ర్యాలీలో మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేషం, బొగ్గారపు దయానంద్ గుప్త, బిఆర్ఎస్ జాతీయ మీడియా స్పోక్స్ పర్సన్ పట్లోళ్ళ కార్తీక్‌రెడ్డిలతో పాటు వేలాది మంది పాల్గొన్నారు.

భారీ ర్యాలీ.. బిఆర్ఎస్ శ్రేణుల కోలాహలం... నియోజకవర్గం నలుమూలల నుండి తరలివచ్చిన వేలాది మంది పార్టీ శ్రేణులు ర్యాలీగా సబితారెడ్డికి మద్దతుగా వెంట వెళ్ళారు. ర్యాలీ కర్మన్‌ఘాట్ హనుమాన్ టెంపుల్ నుండి మంద మల్లమ్మ చౌరస్తా, బాలాపూర్ చౌరస్తా, శివాజీ చౌక్, సుల్తాన్‌పూర్, పహాడీషరీఫ్, తుక్కుగూడ, మహేశ్వరం గేట్, సిరిగిరిపురం గేట్ గుండా మహేశ్వరం ఎమ్మార్వో కార్యాలయం సమీపం వరకు సాగింది. అనంతరం సబితా ఇంద్రారెడ్డి నామినేషన్ పత్రాలను కందుకూరు ఆర్డీఓ, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ సూరజ్‌కుమార్‌కు అందజేశారు.

మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం ఖాయం : మైనంపల్లి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తదితరులు

మల్కాజిగిరి, నవంబర్ 10 ప్రభాతవార్త : ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు డివిజన్ పరిధిలోని మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్, రాజీవ్‌గాంధీ, ముస్లింబస్తీ ఏరియాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాలనీ వాసులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. మల్కాజిగిరి నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి అడుగడుగున లభిస్తుంది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 6 పథకాలను వివరిస్తూ రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంపత్‌గౌడ్,బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, జిఎన్‌వి సతిష్ కుమార్, గౌస్ బాయ్, సయ్యద్ బాబు, ముస్తఫా, సలీం, నజీర్, జలాల్, ఇసాక్, హైమద్, షఫీ, సలీం, రఫిక్, వినోద్‌యాదవ్, సంతోష్ రాందాస్, రఘు యాదవ్, చుంకు శ్రీనివాస్, శివాజీ, రాజారెడ్డి, షకీల్, సయ్యద్ మబ్బు, సందీప్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో 64 నామినేషన్లు దాఖలు

ఉప్పల్, నవంబరు 10 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గంలో శుక్రవారం వరకు మొత్తం 64 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల అధికారి అభిషేక్ అగస్త్య ఆధ్వర్యంలో అధికారులు ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో నామినేషన్లకు ఏర్పాట్లు చేశారు. నిన్నటి వరకు 29 నామినేషన్లు వేయగా, శుక్రవారం ఒక్కరోజు మొత్తం 35 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇప్పటికే ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేయగా, స్వతంత్రులు కూడా పలు నామినేషన్లు దాఖలు చేశారు. నేటితో నామినేషన్ల ప్రక్రియ ముగిసిందని ఎన్నికల అధికారి అభిషేక్ అగస్త్య తెలిపారు. కొందరు అభ్యర్థులు రెండు, మూడు సెట్ల నామినేషన్లు వేశారని, అన్ని పరిశీలిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి శ్రీనివాస్, తహసీల్దార్ వెంకటనరసింహారెడ్డి, సిఐ శ్రవణ్‌కుమార్,ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ పీటర్స్‌మోడల్ స్కూల్లో సైన్స్ ఫెయిర్

స్కూల్లో నిర్వహించిన సైన్స్‌ఫెయిర్‌ను తిలకిస్తున్న ఉపాధ్యాయులు

తార్నాక, నవంబర్ 10 ప్రభాతవార్త: నాచారంలోని సెయింట్ పీటర్స్ మోడల్ స్కూల్లో నిర్వహించిన సైన్స్‌ఫెయిర్ ఆలోచింపజేసే విదంగా విద్యార్థులు వివిద ఎగ్జిబిట్స్‌ను ఏర్పాటు చేశారు.ఇలాంటి సైన్స్‌ఫెయిర్‌లు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎంతో దోహదపడుతాయని స్కూల్ చైర్మన్ ఉదయకుమార్, డైరెక్టర్ శ్రవంతి పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి సైన్స్‌ఫెయిర్‌ను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని వారు పేర్కొన్నారు. విద్యార్థులను సైన్స్‌తోపాటు అన్ని రంగాల్లో ఆసక్తి పెంచేందుకు కృషి చేస్తామని చెప్పారు. అదేవిదంగా విద్యార్థులతో ఫుడ్ ఫెస్ట్‌ను ఏర్పాటు చేసి దాని ద్వార వచ్చిన డబ్బును అనాదాశ్రమంలో ఉన్న పిల్లలకు అందజేస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ షిబా ప్రితికా, ఏఓ తిరుపతి రెడ్డితో పాటు విద్యార్థుల పేరెంట్స్ పాల్గొన్నారు.

అవినీతి రహిత, సుస్థిర పాలన బీజేపీ ద్వారానే సాధ్యం : సామ రంగారెడ్డి

రాజాసింగ్‌తో కలిసి నామినేషన్‌కు ర్యాలీగా వెళ్తున్న సామ రంగారెడ్డి

హయత్‌నగర్, నవంబరు 10 ప్రభాతవార్త: అవినీతి రహిత సుస్థిర ప్రభుత్వం బీజేపీ ద్వారానే సాధ్యమని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, ఎల్.బి.నగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. ఎల్‌బినగర్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా సామరంగారెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా హయత్‌నగర్‌లో శివాలయంలో పూజలు నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బీజేపీ కార్పొరేటర్లు, నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎల్.బి.నగర్‌లో కాషాయజెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎల్.బి.నగర్ ప్రజలు తెలివైన వారని బీజేపీ అవసరాన్ని ప్రజలు గుర్తించారని ప్రచారంలో అడుగడుగునా నీరాజనాలే దీనికి నిదర్శనమన్నారు. తెలంగాణలో హిందువులు ధైర్యంగా తిరగాలన్నా, అన్ని పండుగలను సంతోషంగా చేసుకోవాలన్నా పరీక్షలకు వెళ్లే విద్యార్థినిలు, మహిళల మంగళసూత్రాలు తెగకుండా ఉండాలంటే బీజేపీ అధికారంలోకి రావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తెలంగాణలో కొనసాగాలంటే బీజేపీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో పాలకుల అవినీతి పెరిగిపోంయిందని, అవినీతి రహిత పాలనకోసం కమలం పువ్వు గుర్తుకు ఓటువేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగ మధుసూదన్‌రెడ్డి, బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, కళ్లెంనవజీవన్‌రెడ్డి, మోద్దు లచ్చిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, పవన్ కుమార్‌రెడ్డి, అరుణసురేందర్‌యాదవ్, నర్సింహగుప్త, నాయకులు కళ్లెం రవీందర్‌రెడ్డి, వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

బిజెపితోనే అభివృద్ధి సాధ్యం : అందెల

ప్రచారం నిర్వహిస్తున్న శ్రీరాములుయాదవ్

ఎల్‌బినగర్, నవంబర్ 10 ప్రభాతవార్త: రాష్ట్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని మహేశ్వరం నియోజకవర్గం బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ పేర్కొన్నారు. సరూర్‌నగర్ డివిజన్ కొత్తపేట పీవీటీ మార్కెట్‌లో శుక్రవారం అందెల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చాక ఉచిత విద్య, వైద్యం, అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ నివాసంలో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆరుట్ల సురేష్, డివిజన్ అధ్యక్షులు సిద్దాముదిరాజ్, సురేష్‌ముదిరాజ్, కట్టెల శివ, రవితేజ, పరమేశ్, కార్తీక్, అశోక్‌గుప్తా, శ్రీకాంత్,శ్రీధర్, భిక్షపతి పీవీటీ మార్కెట్ మర్చంట్ అధ్యక్షులు ధనుంజయ్, శ్రీనివాస్, సత్యనారాయణ, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే కాంగ్రెస్ ర్యాలీపై బీఆర్ఎస్ గుండాల రాళ్ల దాడి

ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ఇబ్రహీంపట్నంలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే...

రాచకొండ సిపి డిఎస్‌చౌహాన్‌ను కలిసి వినతి పత్రం సమర్పిస్తున్న రంగారెడ్డి

హయత్‌నగర్, నవంబర్ 10 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి నామినేషన్‌కు తరలివచ్చిన జనసంద్రాన్ని చూసి ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నాయకులు రాళ్లదాడికి పాల్పడ్డారని కాంగ్రెస్ పార్టీ పెద్దఅంబర్‌పేట కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, మున్సిపాలిటీ వైస్‌ఛైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డి, కౌన్సిలర్లు గ్యారాల శ్రీనివాస్‌గౌడ్, సిద్ధంకి కృష్ణారెడ్డి, పసులరాజేందర్ అన్నారు. పెద్దఅంబర్‌పేటలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ర్యాలీపై దాడిచేయడాన్ని ఖండించారు. నియోజకవర్గంలో నాయకులు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీకి వరుస కట్టడంతో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఆయన కుమారుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి దిక్కుతోచని స్థితిలో పడ్డారన్నారు. దీంతో వారం రోజులుగా సమావేశాలలో కిషన్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలలో విద్వేశం పెంచేలా రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ఈక్రమంలో ముందస్తు ప్రణాళికలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద రాళ్లకుప్పలు పోయించుకుని తమ పార్టీ ర్యాలీపై దాడులు చేయించారని తెలిపారు. ఇలాంటి దాడులకు భయపడేది లేదని... ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా మల్‌రెడ్డి రంగారెడ్డి విజయాన్ని అడ్డుకోలేరన్నారు. ముఖ్యంగా మల్‌రెడ్డి రంగారెడ్డికి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్టు ప్రకటించిన తరువాత నుంచి మంచిరెడ్డి నిద్రలేని రాత్రులు గడుపుతున్నారన్నారు. అక్రమ ఆస్తులు కూడబెట్టి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను లాక్కుని వందల కోట్లు సంపాదించిన మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ఓటమి తప్పదన్నారు. బీఆర్ఎస్ గుండాల దాడిలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భయభ్రాంతులకు గురి కావద్దని అన్నింటికీ సిద్ధమై ఎన్నికల్లో గెలిచేవరకు పోరాటం చేయాల్సిందేనన్నారు. కార్యక్రమంలో నాయకులు చామ విజయశేఖర్‌రెడ్డి, గంట శ్రీనివాస్‌రెడ్డి, పాలడుగు నాగార్జున పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జైపాల్‌రెడ్డి

చర్యలు తీసుకోవాలని సిపికి వినతి : మల్‌రెడ్డి...

పెద్దఅంబర్‌పేట, ప్రభాతవార్త : కాంగ్రెస్ నామినేషన్ ర్యాలీపై ముందస్తు ప్లాన్ ప్రకారం రాళ్ల దాడి చేసిన బిఆర్ఎస్ గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్‌ను కలిసి వినతిపత్రంతోపాటు సంబంధిత ఆధారాలను నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు ప్లాన్ ప్రకారం బిఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి దాడికి రెచ్చగొట్టే ప్రసంగాలు చేశాడని.. అతని కుమారుడు ప్రశాంత్‌రెడ్డి కార్యకర్తలపై కాలు దువ్వాడని.. దానిని అదనుగా చూసుకొని బిఆర్ఎస్ గుండాలు కాంగ్రెస్ శ్రేణులపై, వాహనాలపై విచక్షణారహితంగా దాడులు చేశారని అన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తుజరిపి, రాళ్లు వేసిన బిఆర్ఎస్ గుండాలను తక్షణమే అరెస్టు చేయాలని కమిషనర్‌కు తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డ బిఆర్ఎస్అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అతని కుమారుడు, అనుచరులపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారని తెలియజేశారు.

వేణుగోపాల్‌ను కలిసిన మేయర్ పారిజాత

ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌ను కలిసిన పారిజాత

సరూర్‌నగర్, నవంబర్ 10 ప్రభాతవార్త: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్‌పరిస్థితి,ప్రచారం, అసమ్మతి తదితర అంశాలను పార్టీ తరపున పరిశీలించడానికి వచ్చిన ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌ను మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ టిక్కెట్‌ను ఆశించి భంగపడ్డ బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కలిసారు. తాజ్‌కృష్ణ హోటల్‌లో బస చేసిన వేణుగోపాల్‌ను ఆమె తన భర్త మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డితో మర్యాదపూర్వకంగా కలిసారు. అదే విధంగా మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి తదితరులు కూడా కెసి వేణుగోపాల్‌ను కలిసి మాట్లాడారు.

బిఆర్ఎస్‌కు కర్రె కృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి గుడ్‌బై.. కాంగ్రెస్‌లో చేరిక : పారిజాత

సరూర్‌నగర్, నవంబర్ 10 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ కార్పొరేషన్‌కు చెందిన జిల్లా బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు కర్రె కృష్ణ, గుర్రంగూడకు చెందిన సీనియర్ బిఆర్ఎస్‌నాయకుడు, కార్పొరేషన్ బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డిలు పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు వారు బడంగ్‌పేట్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాతనర్సింహారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా వేసి అభినందించారు. సీనియర్ నాయకుడైన కర్రె కృష్ణ, తన అనుచరవర్గం, విష్ణువర్ధన్‌రెడ్డితో పాటు ఆయన వర్గీయులు కాంగ్రెస్‌లో చేరడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేసి పార్టీలో సరైన గౌరవం లభించేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, భాగ్యనగర్ వైస్ ఛైర్మన్ బంగారు బాబు, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, ఎర్ర జైహింద్, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, అమృతానాయుడు, కప్పాటి పాండురంగారెడ్డి, బాల్‌నింగని జంగయ్య, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, గొరిగె అయిలమ్మ తదితరులు పాల్గొన్నారు.

మలక్‌పేట నియోజకవర్గంలో చివరి రోజు 8 మంది అభ్యర్థులు నామినేషన్లు

మలక్‌పేట, నవంబర్ 10 ప్రభాతవార్త: మలక్‌పేట నియోజకవర్గానికి సంబంధించి మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఎన్నికల నామినేషన్ కేంద్రంలో చివరిరోజు నామినేషన్లు వేసిన 8 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీనుండి 10వ తేదీ వరకు 32 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు. గుర్తింపు పొందిన పార్టీలనుండి 5గురు అభ్యర్థులు నామినేషన్ వేయగా, రిజిస్టర్డ్ పార్టీలకు చెందిన అభ్యర్థులు 15 మందితోపాటు మరో 12 మంది స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని ఎన్నికల అధికారి ఉపేందర్‌రెడ్డి వివరించారు.

రాష్ట్రంలో బిఆర్ఎస్ అవినీతి పాలనను అంతమొందించాలి: మధుయాష్కీగౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న మధుయాష్కీగౌడ్

ఎల్‌బినగర్, నవంబర్ 10 ప్రభాతవార్త: బిఆర్ఎస్ అవినీతి పాలనను అంతమొందించేందుకు ప్రజలంతా ఏకధాటిపైకి రావాలని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీగౌడ్ విజ్ఞప్తి చేశారు. నాగోల్‌లోని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఇంటికి వచ్చిన ఆయన మద్దతు కోరారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ గతంలో బీసీ దళపతి ఆర్.కృష్ణయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నామని, ఈ సారి బీసీ బిడ్డ మధుయాష్కీని అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపుతామన్నారు. బీసీలను రాజకీయ పార్టీలు ఓటు వేసే యంత్రాలుగానే వాడుతున్నారని, రాజ్యాధికారంలో వాటా ఇస్తలేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ వందల కోట్లు సంపాదించుకున్నాడు తప్ప ప్రజల కోసం ఏమీ చేయలేదని, బంగారు తెలంగాణ చేస్తానని చెప్పి కల్వకుంట్ల కుటుంబం ఒక్కటే బంగారుకుటుంబంగా మార్చుకునానరని, పేదల బతుకులు మారలేదన్నారు. విద్యావంతుడు, రాజకీయవేత్త మధుయాష్కిని గెలిపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి,ఎల్బీనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు పున్న గణేష్, శ్రీశైలం, మమతఅమరేందర్‌రెడ్డి, చౌటుపల్లి సురేశ్, జలపల్లి కిరణ్, రాపోలు నరసింహ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. ఉప్పల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా : బిఎల్ఆర్

ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, నవంబరు 10 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్